**Signature and Name of Invigilator**

1. (Signature) ____________________

 (Name) ____________________

2. (Signature) ____________________

 (Name) ____________________

**OMR Sheet No. :** ..............................................

(To be filled by the Candidate)

**Roll No.** | | | | | | | |

(In figures as per admission card)

**Roll No.** ____________________

(In words)

**Test Booklet No.**

**J—2709**

**PAPER—II**

# TELUGU

**Time : 1¼ hours]** **[Maximum Marks : 100**

Number of Pages in this Booklet : **16** Number of Questions in this Booklet : **50**

## Instructions for the Candidates

1. Write your roll number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the question booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the oval as indicated below on the correct response against each item.

   **Example :** (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the Answer Sheet given **inside the Paper I booklet only**. If you mark at any place other than in the ovals in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the test booklet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is NO negative marking.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. पहले पृष्ठ के ऊपर नियत स्थान पर अपना रोल नम्बर लिखिए।
2. इस प्रश्न-पत्र में पचास बहुविकल्पीय प्रश्न हैं।
3. परीक्षा प्रारम्भ होने पर, प्रश्न-पुस्तिका आपको दे दी जायेगी। पहले पाँच मिनट आपको प्रश्न-पुस्तिका खोलने तथा उसकी निम्नलिखित जाँच के लिए दिये जायेंगे जिसकी जाँच आपको अवश्य करनी है :
   (i) प्रश्न-पुस्तिका खोलने के लिए उसके कवर पेज पर लगी कागज की सील को फाड़ लें। खुली हुई या बिना स्टीकर-सील की पुस्तिका स्वीकार न करें।
   (ii) **कवर पृष्ठ पर छपे निर्देशानुसार प्रश्न-पुस्तिका के पृष्ठ तथा प्रश्नों की संख्या को अच्छी तरह चैक कर लें कि ये पूरे हैं। दोषपूर्ण पुस्तिका जिनमें पृष्ठ/प्रश्न कम हों या दुबारा आ गये हों या सीरियल में न हों अर्थात किसी भी प्रकार की त्रुटिपूर्ण पुस्तिका स्वीकार न करें तथा उसी समय उसे लौटाकर उसके स्थान पर दूसरी सही प्रश्न-पुस्तिका ले लें। इसके लिए आपको पाँच मिनट दिये जायेंगे। उसके बाद न तो आपकी प्रश्न-पुस्तिका वापस ली जायेगी और न ही आपको अतिरिक्त समय दिया जायेगा।**
   (iii) इस जाँच के बाद प्रश्न-पुस्तिका की क्रम संख्या OMR पत्रक पर अंकित करें और OMR पत्रक की क्रम संख्या इस प्रश्न-पुस्तिका पर अंकित कर दें।
4. प्रत्येक प्रश्न के लिए चार उत्तर विकल्प (A), (B), (C) तथा (D) दिये गये हैं। आपको सही उत्तर के दीर्घवृत्त को पेन से भरकर काला करना है जैसा कि नीचे दिखाया गया है।

   **उदाहरण :** (A) (B) ● (D)

   जबकि (C) सही उत्तर है।
5. प्रश्नों के उत्तर **केवल प्रश्न पत्र I के अन्दर दिये गये** उत्तर-पत्रक पर ही अंकित करने हैं। यदि आप उत्तर पत्रक पर दिये गये दीर्घवृत्त के अलावा किसी अन्य स्थान पर उत्तर चिन्हांकित करते है, तो उसका मूल्यांकन नहीं होगा।
6. अन्दर दिये गये निर्देशों को ध्यानपूर्वक पढ़ें।
7. कच्चा काम (Rough Work) इस पुस्तिका के अन्तिम पृष्ठ पर करें।
8. यदि आप उत्तर-पुस्तिका पर अपना नाम या ऐसा कोई भी निशान जिससे आपकी पहचान हो सके, किसी भी भाग पर दर्शाते या अंकित करते हैं तो परीक्षा के लिये अयोग्य घोषित कर दिये जायेंगे।
9. आपको परीक्षा समाप्त होने पर प्रश्न-पुस्तिका एवं OMR उत्तर-पत्रक निरीक्षक महोदय को लौटाना आवश्यक है और परीक्षा समाप्ति के बाद उसे अपने साथ परीक्षा भवन से बाहर न लेकर जायें।
10. **केवल नीले/काले बाल प्वाईंट पैन का ही इस्तेमाल करें।**
11. **किसी भी प्रकार का संगणक ( कैलकुलेटर ) या लाग टेबल आदि का प्रयोग वर्जित है।**
12. **गलत उत्तर के लिए अंक नहीं काटे जायेंगे।**

# TELUGU

## PAPER – II

**Note :** This paper contains **fifty** (50) objective-type questions, each question carrying **two** (2) marks. Attempt **all** of them.

సూచన : ఈ ప్రశ్నపత్రంలో యాభై (50) ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానాలుగా ఇచ్చిన నాలుగింటిలో సరైనదానిని గుర్తించండి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు (2) మార్కులు. అన్ని ప్రశ్నలూ తప్పనిసరి.

**1.** వర్ణవ్యత్యయానికి ఉదాహరణం :

(A) సర్పము (B) నవ్వుటాల (C) రథము (D) కృత్యము

**2.** సంస్కృతంలో ప్రథమ సమగ్ర వ్యాసకర్త :

(A) పతంజలి (B) భామహుడు (C) భర్తృహరి (D) పాణిని

**3.** 'చెంబు' శబ్దానికి కలిగిన అర్థపరిణామం ఏమిటి ?

(A) అర్థ సంకోచం (B) అర్థ గౌరవం

(C) అర్థ వ్యాకోచం (D) అర్థ పరివర్తనం

**4.** పద్యశాసనాలలోని తొలి తెలుగు ఛందస్సు :

(A) తరువోజ (B) చంపకమాల

(C) తరళము (D) ఉత్పలమాల

**5.** 'ఈ పుస్తకం చదువు' ఇది ఏ వాక్యం ?

(A) ఏకవచన విధ్యర్థకం (B) బహుముఖ విధ్యర్థకం

(C) సంక్లిష్ట వాక్యం (D) సామాన్య వాక్యం

6. ‘క్షితిలో నీ మార్గమెవరికిన్ రాదు సుమీ’ అని ప్రశంసింపబడిన కవి :

(A) శ్రీనాథుడు (B) రఘునాథ నాయకుడు

(C) చేమకూరవేంకటకవి (D) పింగళి సూరన

7. ‘సంగీత సాహిత్య నామక విద్యా యుగళంబు’ అని చెప్పబడిన కావ్యం :

(A) వసుచరిత్ర (B) ఆముక్తమాల్యద

(C) కళాపూర్ణోదయం (D) హరిశ్చంద్రనలోపాఖ్యానం

8. ‘నిగమశర్మ అక్క’ పాత్ర ఏ గ్రంథంలోనిది ?

(A) కాశీఖండం (B) భీమేశ్వర పురాణం

(C) ఉద్భటారాధ్య చరిత్ర (D) పాండురంగ మహాత్మ్యం

9. ‘ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును’ ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును’ అన్న కవి :

(A) రాయప్రోలు (B) గురజాడ (C) దువ్వూరి (D) దేవులపల్లి

10. ‘అమలిన శృంగార తత్త్వాన్ని’ ప్రవేశపెట్టిన కవి :

(A) సినారె (B) నాయని (C) రాయప్రోలు (D) పేదుల

11. బోయి భీమన్న అధిక్షేప శతకం :

(A) పిల్లి శతకం (B) పొగచుట్ట శతకం

(C) పకోడి శతకం (D) చీపురుపుల్ల శతకం

12. ‘దిక్’ లని ఎవరి కవితలను అంటారు ?

(A) విప్లవ కవితలు (B) స్త్రీవాద కవితలు

(C) దిగంబర కవితలు (D) అభ్యుదయ కవితలు

13. జానపద కవిత్వాన్ని 'మధుర కవితలు' అని పిలిచిన వారు :

(A) వావిలాల సోమయాజి (B) పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి

(C) శ్రీపాదగోపాల కృష్ణమూర్తి (D) పేటూరి ప్రభాకరశాస్త్రి

14. 'The study of folk-lore' సంపాదకుడు ఎవరు ?

(A) ఆర్ ఎస్ బాగ్స్ (B) అలెన్ డండెస్ (C) స్టిత్ థాంప్సన్ (D) ప్రాప్

15. 'సర్వాయి పాపని కథ' ను మొదట సేకరించిన వారు :

(A) బిరుదు రాజు రామరాజు (B) మల్లంపల్లి సోమశేఖరశర్మ

(C) జె.ఏ. బోయిల్ (D) నాయని కృష్ణకుమారి

16. 'లోచన' ఏ గ్రంథానికి వ్యాఖ్యానం ?

(A) నాట్య శాస్త్రం (B) కావ్యదర్శం (C) కావ్యమీమాంస (D) ధ్వన్యాలోకం

17. మాయారసం ప్రతిపాదించిన ఆలంకారికుడు :

(A) భానుదత్తుడు (B) రూపగోస్వామి

(C) భరతుడు (D) అభినవగుప్తుడు

18. 'పండు పాట' ఏ కథకు సంబంధించినది ?

(A) రామాయణ కథ (B) భాగవత కథ

(C) భారత కథ (D) పేరంటాళ్ళ కథ

19. తెలుగునుంచి సంస్కృతానికి వెళ్ళిన ప్రక్రియ :

(A) శతకం (B) ముక్తకం

(C) దండకం (D) ఉదాహరణం

20. విజయనగర పాలకులలో మొదటి వంశం :

(A) సాళువ (B) తుళువ (C) ఆరవీటి (D) సంగమ

కింది గద్యభాగాన్ని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలివ్వండి :

వేదాలలో నిజమైన దేవతలు గొప్పతనం ఆపాదించబడ్డ మానవుల వంటివారే; వారు మానవులలాగే పుట్టి, మానవుల ఉద్దేశాలు, మనోవికారాలతో ప్రభావితులైనవారే అయినా, మరణం మాత్రం లేనివారు. ఈ దేవతలు ప్రకృతిలోని వస్తువులకీ, సంభవాలకీ ప్రతినిధులు అనడానికి ఇంచుమించు అపవాదమే లేదు. కాని వీరి మధ్య పురుషతారోపం పొందిన స్థాయి విషయంలో  తరతమ భేదాలు ఉన్నాయి. ఒక దేవత పేరూ ; ఆ దేవతకి ఆధారమైన ప్రకృత్యంశం పేరూ ఒకటే అయినప్పుడు పురుషతారోపం ప్రాథమిక దశని దాటిపోలేదు. ద్యౌస్ (ద్యౌస్ –) 'స్వర్గం', పృథివి 'భూమి', సూర్యుడు (సూర్య –) ఉషస్సు - ఇవి ఇటువంటి దేవతలు; ఈ పేర్లు ప్రకృత్యంశాలకీ, వాటి ప్రతినిధులైన దేవతలకీ కూడా వర్తిస్తాయి. అదే విధంగా యజ్ఞంలో ప్రాధాన్యం వహించే దేవతలైన అగ్ని (అగ్ని –), సోముడు (సోమ –) – వీరి విషయంలో కూడా పురుషతారోపణ కొంతవరకూ పరిమితమవడానికి కారణం వీరికి ఆధారాలై అవే పేర్లతో వ్యవహరించబడే 'నిప్పు', 'సోమరసం' అనే నిత్యపరిచితమైన ప్రకృత్యంశాల స్వభావ జ్ఞానమే. ఒక దేవత పేరూ, ఆ దేవతకి ఆధారమైన ప్రకృత్యంశం పేరు, పేరయినప్పుడు ఆ రెండింటి మధ్య సంబంధం తెగిపోయి పురుషతారోపం వృద్ధి పొందుతుంది. తుఫాను దేవతలైన మరుత్తుల (మరుత్–) విషయంలో ఇలా జరిగింది. వేద ఋషులకి మరుత్తులకీ తుఫానుకీ ఉన్న సంబంధం కొంతవరకూ తెలిసి ఉన్నా, అది వాయువు (వాయు–) అనే దేవతకీ 'గాలి' కీ మధ్య ఉన్న సంబంధమంత సన్నిహితం కాదు. చివరిగా పేర్లలో వున్న తేడాతోబాటు, ఒక దేవత వేదకాలానికి ముందే కల్పించబడి ఉన్నప్పుడు, ఆ దేవతకీ ప్రకృత్యంశానికీ మధ్య ఉన్న సంబంధం పూర్తిగా తెగిపోయి ఉంటుంది. వరుణుడి (వరుణ-) విషయంలో ఇదే జరిగింది; వరుణుడికీ ప్రకృత్యంశానికీ మధ్య ఉన్న సంబంధం వేదాల ముందు కాలం నుంచి మిగిలిన ఐతిహ్యాల ద్వారానే ఊహించగలం. వరుణుడి విషయంలో ఈ భేదం ఎంత వరకూ వెళ్ళిందంటే, ఆయన వ్యక్తిత్వం ఏకదేవాత్మకమైన మతంలో ఉన్నతుడైన దైవ ప్రభువు వ్యక్తిత్వంతో పోలి ఉంది.

**21.** వేదాలలో దేవతలకు మానవులకు ఉన్న భేదం :

(A) మనోవికాసాల వైరుధ్యం.

(B) దేవతలు మానవుల వంటివారే అయినా, వారికి మరణం లేదు.

(C) మానవులలాగే పుట్టనివారు దేవతలు.

(D) మనోవికారాలలో వైవిధ్యం.

**22.** వేదాలలోని దేవతలు దేనికి ప్రతినిధులు ?

(A) మానవ ప్రకృతికి

(B) ప్రకృతికి

(C) ప్రకృతిలోని వస్తువులకు సంభవాలకు

(D) సమస్త లౌకిక ప్రపంచానికి

23. పురుషతారోపం ఎప్పుడు వృద్ధి పొందుతుంది?

(A) దేవతారాధన పెరిగినప్పుడు

(B) మానవ నమ్మకాలు వృద్ధి చెందినప్పుడు

(C) ప్రకృతి ఆరాధనతో

(D) దేవతపేరు, దేవతకు ఆధారమైన ప్రకృతి అంశం పేరయినప్పుడు.

24. దేవతకి ప్రకృత్యంశానికి సంబంధం ఎప్పుడు తెగిపోయింది?

(A) దేవతల కల్పన ప్రకృతితో ముడిపడినప్పుడు

(B) దేవత వేదకాలానికి ముందే కల్పించబడినప్పుడు

(C) మానవుడు దేవతలను కల్పించుకొన్నప్పుడు

(D) మానవుడికి ప్రకృతితో సంబంధం తెగిపోయినప్పుడు

25. వరుణుడి వ్యక్తిత్వం ఎవరితో పోలి ఉంది?

(A) ఉన్నతుడైన దైవ ప్రభువుతో
(B) ప్రకృతితో
(C) సర్వోన్నతుడితో
(D) ప్రకృతిలోని వస్తువులతో

26. వ్యాసుని శిష్యులు :

(i) జైమిని

(ii) వైశంపాయనుడు

(iii) జనమేజయుడు

(iv) శుకుడు

(A) (i), (iv)

(B) (ii), (iii)

(C) (i), (ii)

(D) (ii), (iv)

27. రాయలు అల్లసాని పెద్దనకు ఇచ్చిన అగ్రహారాలు :

(i) కోకటం

(ii) నందంపూడి

(iii) ప్రియాగ్రహారం

(iv) తప్పైంపూడి

(A) (i), (iv)

(B) (i), (ii)

(C) (iii), (iv)

(D) (ii), (iii)

28. తెలుగు సాహిత్యంలో అనామక స్త్రీపాత్రలు :

(i) ప్రవరుని తల్లి

(ii) గిరిక చెలికత్తె

(iii) నిగమశర్మ అక్క

(iv) నిరంకుశుని భార్య

(A) (ii), (iii)

(B) (iii), (iv)

(C) (ii), (iv)

(D) (i), (iv)

29. కొలకలూరి ఇనాక్ కథానికలు :

(i) ఊరబావి

(ii) గాలివాన

(iii) తలలేనాడు

(iv) మాక్లీ దుర్గంలో కుక్క

(A) (i), (ii)

(B) (ii), (iii)

(C) (iii), (iv)

(D) (i), (iii)

30. స్త్రీవాద రచయిత్రులు :

(i) ఆనందారామం

(ii) ఓల్గా

(iii) యద్దనపూడి సులోచనారాణి

(iv) కుప్పిలి పద్మ

(A) (i), (ii)

(B) (ii), (iii)

(C) (ii), (iv)

(D) (iii), (iv)

31. మనుచరిత్రలోని స్త్రీపాత్రలు :

(i) మనోరమ

(ii) వరూధని

(iii) గిరిక

(iv) మంజువాణి

(A) (ii), (iii)

(B) (iii), (iv)

(C) (i), (iv)

(D) (i), (ii)

**32.** ఇంగ్లీషులోని Ballad ను తెలుగులో ఇలా పిలుస్తారు :

(i) కథాగేయం

(ii) కట్టుకథ

(iii) గేయగాథ

(iv) వీరగాథ

(A) (i), (ii), (iii)

(B) (i), (iii), (iv)

(C) (i), (ii), (iv)

(D) (ii), (iii), (iv)

**33.** భాసుని రూపకాలు :

(i) ఊరుభంగం

(ii) ప్రతిమ

(iii) మాళవికాగ్నిమిత్రం

(iv) అభిషేకం

(A) (ii), (iii), (iv)

(B) (i), (ii), (iii)

(C) (i), (ii), (iv)

(D) (i), (iii), (iv)

34. నాటక కర్తలు :

(i) నండూరి సుబ్బారావు

(ii) ధర్మవరం కృష్ణమాచార్యులు

(iii) కోలాచలం శ్రీనివాసరావు

(iv) చిలకమర్తి లక్ష్మీ నరసింహం

(A) (i), (ii), (iii)

(B) (i), (ii), (iv)

(C) (i), (iii), (iv)

(D) (ii), (iii), (iv)

35. నవీన్ రచనలు :

(i) అంపశయ్య

(ii) కాలరేఖలు

(iii) చీకటి రోజులు

(iv) అమెరికా అమెరికా

(A) (i), (ii), (iii)

(B) (ii), (iii), (iv)

(C) (i), (ii), (iii), (iv)

(D) ఇవేవి కాదు

కాలక్రమాన్ని బట్టి సరైన వరుసను గుర్తించండి :

36. (A) భీష్మపర్వం, ద్రోణపర్వం , కర్ణపర్వం, శల్యపర్వం
(B) శల్యపర్వం, భీష్మపర్వం, ద్రోణపర్వం, కర్ణపర్వం
(C) ద్రోణపర్వం, భీష్మపర్వం, శల్యపర్వం, కర్ణపర్వం
(D) భీష్మపర్వం, కర్ణపర్వం, ద్రోణపర్వం, శల్యపర్వం

37. కనకాభిషేక గ్రహీతల వరుస :
(A) రఘునాథనాయకుడు, మధురవాణి, రంగాజమ్మ, శ్రీనాథుడు
(B) శ్రీనాథుడు, మధురవాణి, రఘునాథనాయకుడు, రంగాజమ్మ
(C) శ్రీనాథుడు, రఘునాథనాయకుడు, మధురవాణి, రంగాజమ్మ
(D) శ్రీనాథుడు, రఘునాథనాయకుడు, రంగాజమ్మ, మధురవాణి

38. (A) బోయిభీమన్న, గుఱ్ఱంజాషువా, కత్తిపద్మారావు, ఎండ్లూరిసుధాకర్
(B) గుఱ్ఱంజాషువా, బోయిభీమన్న, కత్తిపద్మారావు, ఎండ్లూరిసుధాకర్
(C) గుఱ్ఱంజాషువా, బోయిభీమన్న, ఎండ్లూరిసుధాకర్, కత్తిపద్మారావు
(D) బోయిభీమన్న, గుఱ్ఱంజాషువా, ఎండ్లూరిసుధాకర్, కత్తిపద్మారావు

39. (A) వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు
(B) వసంతం, వర్షం, గ్రీష్మం, శరత్తు
(C) శరత్తు, వసంతం, వర్షం, గ్రీష్మం
(D) వర్షం, శరత్తు, వసంతం, గ్రీష్మం

40. (A) జేష్ఠం, చైత్రం, శ్రావణం, ఆశ్వీయుజం
(B) చైత్రం, జేష్ఠం, శ్రావణం, ఆశ్వీయుజం
(C) చైత్రం, జేష్ఠం, ఆశ్వీయుజం, శ్రావణం
(D) శ్రావణం, ఆశ్వీయుజం, చైత్రం, జేష్ఠం

**41.** (A) సన్యాసం, గృహస్థం, వానప్రస్థం, బ్రహ్మచర్యం

(B) బ్రహ్మచర్యం, గృహస్థం, సన్యాసం, వానప్రస్థం

(C) బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం

(D) గృహస్థం, బ్రహ్మచర్యం, వానప్రస్థం, సన్యాసం

**42.** (A) నిర్వచనోత్తర రామాయణం, నృసింహ పురాణం, ఉత్తర హరివంశం, మరుత్తరాట్చరిత్ర.

(B) నిర్వచనోత్తర రామాయణం, ఉత్తర హరివంశం, నృసింహ పురాణం, మరుత్తరాట్చరిత్ర.

(C) నృసింహ పురాణం, నిర్వచనోత్తర రామాయణం, ఉత్తర హరివంశం, మరుత్తరాట్చరిత్ర.

(D) మరుత్తరాట్చరిత్ర, ఉత్తర హరివంశం, నృసింహ పురాణం, నిర్వచనోత్తర రామాయణం.

**43.** (A) ఆంధ్రకవి తరంగిణి, ఆంధ్రకవుల చరిత్ర, సమగ్రాంధ్ర సాహిత్యం, తెలుగుసాహిత్య చరిత్ర

(B) ఆంధ్రకవుల చరిత్ర, సమగ్రాంధ్ర సాహిత్యం, ఆంధ్రకవి తరంగిణి, తెలుగుసాహిత్య చరిత్ర

(C) ఆంధ్రకవుల చరిత్ర, ఆంధ్రకవి తరంగిణి, సమగ్రాంధ్ర సాహిత్యం, తెలుగుసాహిత్య చరిత్ర

(D) ఆంధ్రకవి తరంగిణి, ఆంధ్రకవుల చరిత్ర, తెలుగుసాహిత్య చరిత్ర, సమగ్రాంధ్ర సాహిత్యం

కింది వాటిలో సరియైన జతలుగల వరుసను గుర్తించండి

**44.** (a) మహేశ్వరాంఘ్రి కమల ధ్యానైక శీలుడు (i) శ్రీనాథుడు

(b) ఈశ్వరార్చన కళాశీలుడు (ii) పింగళిసూరన

(c) లలాటేక్షణ భక్తి శీలుడు (iii) నన్నయ

(d) అవిరళజపహోమ తత్పరుడు (iv) తిక్కన

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (iv) | (i) | (ii) | (iii) |
| (B) | (i) | (ii) | (iii) | (iv) |
| (C) | (ii) | (iii) | (iv) | (i) |
| (D) | (iii) | (iv) | (i) | (ii) |

**45.** (a) మనోరమ (i) అస్త్ర హృదయవిద్య

(b) కళావతి (ii) పద్మినీ విద్య

(c) విభావసి (iii) తిర్యగ్భాషా విద్య

(d) స్వరోచి (iv) ఆయుర్వేద విద్య

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (iv) | (iii) | (ii) | (i) |
| (B) | (ii) | (i) | (iv) | (iii) |
| (C) | (i) | (ii) | (iii) | (iv) |
| (D) | (iv) | (iii) | (i) | (ii) |

46. (a) సూక్తి వైచిత్రి (i) నాచన సోమన

(b) సంగీత సాహిత్య సమరాంగణ చక్రవర్తి (ii) ఎఱ్ఱన

(c) సంగీత రహస్య కళానిధి (iii) రఘునాథ నాయకుడు

(d) సంవిధాన చక్రవర్తి (iv) రామరాజ భూషణుడు

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (iii) | (iv) | (i) |
| (C) | (iii) | (iv) | (ii) | (i) |
| (D) | (iv) | (ii) | (iii) | (i) |

47. (a) రీతిరాత్మా కావ్యస్య (i) విశ్వనాథుడు

(b) వక్రోక్తిః కావ్యజీవితమ్ (ii) ఆనంద వర్ధనుడు

(c) కావ్యస్యాత్మా ధ్వనిః (iii) కుంతకుడు

(d) వాక్యం రసాత్మకం కావ్యమ్ (iv) వామనుడు

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (iii) | (iv) | (i) |
| (C) | (iii) | (iv) | (i) | (ii) |
| (D) | (iv) | (iii) | (ii) | (i) |

48. (a) కవి కోకిల (i) కందుకూరి వీరేశలింగం

(b) కవిసామ్రాట్ (ii) గుఱ్ఱం జాషువా

(c) గద్య తిక్కన (iii) విశ్వనాథ సత్యనారాయణ

(d) నవయుగ కవి చక్రవర్తి (iv) దువ్వూరి రామిరెడ్డి

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (iv) | (iii) | (i) | (ii) |
| (B) | (i) | (ii) | (iii) | (iv) |
| (C) | (ii) | (iii) | (i) | (iv) |
| (D) | (ii) | (i) | (iv) | (iii) |

**49.** (a) ఓల్గా (i) ఇల్లలకగానే

(b) కుప్పిలి పద్మ (ii) శత్రుస్పర్శ

(c) కొండేపూడి నిర్మల (iii) రాజకీయ కథలు

(d) పి. సత్యవతి (iv) సాలభంజిక

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (i) | (iv) | (iii) |
| (C) | (iii) | (iv) | (ii) | (i) |
| (D) | (iv) | (iii) | (ii) | (i) |

**50.** (a) చిలుకూరి దేవపుత్ర (i) అద్దంలో చందమామ

(b) కళ్యాణరావు (ii) అంటరాని వసంతం

(c) కొలకలూరి ఇనాక్ (iii) సర్కార్ గడ్డి

(d) పేముల ఎల్లయ్య (iv) కక్క

| | *(a)* | *(b)* | *(c)* | *(d)* |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iv) | (iii) |
| (B) | (i) | (ii) | (iii) | (iv) |
| (C) | (ii) | (i) | (iii) | (iv) |
| (D) | (iv) | (iii) | (i) | (ii) |

**- o O o -**

**Space For Rough Work**